Regd. No. H NB. 18 విడిప్రతి 60 పైసలు 20-2-1981

సూటింగులు
షర్టింగులకు
మోడరన్‌స్టోర్స్
ట్రంకురోడ్డు,
నెల్లూరు.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 52 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 8

జెరాక్స్ (ఫోటోస్టేట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్

దస్తావేజులు, మార్కుల జాబితాలు ప్రాంసరీనోట్లు, లైసెన్సులు, ప్లానులు, రేడియో డయాగ్రాములకు కాపీలు తీసియివ్వబడును.

Rtn. డి. సి. హరిబాబు
రాధా థియేటర్ దగ్గర - నెల్లూరు
ఫోన్ : 849

# వెంగళరావు రాజీనామాతో రాష్ట్రంలో కాంగ్రెస్ (యు) పూజ్యం!

రాష్ట్ర కాంగ్రెస్ (యు) అధ్యక్ష పదవికి మాజీ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు రాజీనామా ఇచ్చారు. వెంగళరావుగారు అధ్యక్షతనుండి వైదొలగారే కాని, ఆ పార్టీ సభ్యత్వాన్ని వదలుకోలేదు.

కాంగ్రెస్ (యు) దేశంలోనే నామమాత్రమైన పార్టీ అయిపోయింది. మన రాష్ట్రంలో సరేసరి. సభ్యులు లేని పార్టీకి అధ్యక్షత వహించడం హాస్యాస్పదంగా వుంటుందనుకున్నారో, లేక తప్పేదేదో, పనిలేని ఆ పదవికూడా అడ్డం అనుకున్నారో ఏమోకాని, వెంగళరావుగారు ఆలస్యంగానైనా మంచిపని చేశారనే అనుకోవాలి

మా రాజకీయ పరిశీలకుడు

కాంగ్రెస్ (యు) లో వ్రేళ్ళ మీద లెక్కించ దగిన పెద్దనాయకులు తప్ప, కార్యకర్తలే లేరు. ఆ నాయకులు కూడా శక్తియుక్తులుదిగినవారేకాని, పూర్వాహంగా పటుత్వంగా పనిచేయగలిగినవారుకాదు. వారిలో పూర్వానికి, పార్టీపట్ల ఆసక్తికి అస్కారమేలేదు. "ఇందిరాగాంధీ అదింది ఆట. పాడిందిపాట" కాకూడదనేబింకంతో తమకూ వ్యక్తిత్వం వున్నదనేపౌరుషంతో వాళ్ళు ఆ పార్టీలో వుండిపోవడమేకాని; ఆ పార్టీ ప్రజల్లో చొచ్చుకుంటుందనే నమ్మకంతోకాని, అతి మళ్ళీ అధికారానికి వస్తుందనే ఆశతోకాని కాదు. ఇందిరా గాంధీ తొత్తులనిపించుకోవడం ఇష్టంలేకనే వారు కృష్ణరామ అనుకుంటూ ఆ పార్టీలో వుండిపోతున్నారు. మనదేశ ప్రజల్లో వ్యక్తిత్వానికి విలువలేదు; వున్నతప్రమాణాలకు గుర్తింపులేదు. అధికార ఆరాధన తప్ప, ఇంకొకవూనులేదు. ఎంత పెద్ద నాయకుడైనా, ఎంత సేవచేసినవాడైనా, ఎంత సమర్థుడైనా అధికారంలో వున్నంత వరకే చెలామణి అధికారానికి దూరమైతే, ప్రజల చూపుకూడా దూరమైపోతారు. అటువంటి ప్రజలతోకూడిన దేశంలో తమదే అసలు సిసలు కాంగ్రెసని, తామే

—కొరవ 7 వ పేజీలో

## గుండెల్లో రైళ్లు

రైలు ఛార్జీలు మళ్ళీ పెంచారు. సెకండ్‌క్లాస్ ఛార్జీ 10 శాతం, ఫస్ట్‌క్లాస్ 12.5 శాతం పెరిగాయి. స్లీపర్ ఛార్జీలుకూడా పెంచారు. మొదటిరాత్రికి రు 8 లు, తర్వాత రాత్రికొకు ఐదేసి రూపాయలట. ఈ పెంపకంవల్ల రైల్వే ఆదాయం 358 కోట్లు పెరగగలదని అంచనా.

కొత్త ఛార్జీల ప్రకారం నెల్లూరు నుంచి హైదరాబాదుకు సెకెండ్ క్లాస్ రు 34 లు, ఫస్ట్‌క్లాస్ రు147 అవుతుంది. స్లీపర్ ఛార్జీ సరేసరి. ఇదీ రైల్వే 'అభివృద్ధి' కార్యక్రమం.

విందు భోజనం
పసందు భోజనం

ఆవకాయ
అప్పడాలు
అల్లం చట్నీ

అరటి కూర
సాంబారు
రసం

తర్వాత పెరుగు.....

అబ్బా, అమోఘం, అద్భుతం, అద్వితీయం !

'81 ఫిబ్రవరి 23 తేదిన ఉ॥ 10-30 గం॥ నుండి
భోజన విభాగం
ప్రారంభిస్తున్నాము.

ప్రతిరోజూ రండి ! పసందైన విందారగించండి !

ఈ శుభ సందర్భముగా 24-2-81 మంగళవారము శెలవు లేదు.

అందరికీ అందుబాటులో త్వరలో ప్రారంభం :- స్వీట్స్, సావరీస్, కూల్‌డ్రింక్స్ విభాగం

ప్రొప్రయిటర్ : వి. హెచ్. బాబు.

వెంకటరమణ విలాస్
పొగతోట [-] నెల్లూరు

# అసభ్యం, అనాగరికం!

శాసనసభల్లోకాని, పార్లమెంటులో కాని తిట్టుకోవడం సర్వసాధారణం. శాసనసభల్లో అయితే కొట్టుకోవడం కూడా కొత్తకాదు. లోక్‌సభలోమాత్రం ఇంతవరకులేదు: 17 తేది న మటనే మొదటిది. అది ప్రపంచ రికార్డు అవునోకాదో తెలియదుకాని, ఇతరంటే అసభ్యకరమైన, అనాగరికమైన, తలవంపు సంఘటన మరొకటుండదు. మనపార్లమెంటు చరిత్రలో ఇది మొదటిదేకాదు, ఆఖరుది కావాలని కోరుకోవడం తప్ప చేయగలిగిందేముంది?

అహమ్మదాబాద్ వైద్యవిద్యార్థుల ఆందోళన, కొట్లాటలు, అరాజకం పాతకుంబ తెలిసేవుంటుంది. వైద్యకళాశాలల్లో సీట్ల రిజర్వేషన్లకు వ్యతిరేకంగా సాగుతున్న ఆందోళన అది. దానికి సంబంధించి గుజరాత్ పోలిస్ హరిజన విద్యార్థులపట్ల ద్వేషంతో వ్యవహరించిందని, వారిని హింసించిందని ఆరోపిస్తూ, ఇందిరా కాంగ్రెసుకు చెందిన హీరాలాల్ పార్మర్ అనే హరిజన సభ్యుడు తన నిరసనతెలియజేయడానికి సభలోనే బైఠాయించడం, అదికారపార్టీ సభ్యుల అయిన్ని ప్రతిమ లాడి,భంగపరి, ఆఖరుకు బలవంతంగా సీట్లో కూర్చోబెట్టడం, ప్రతిపక్షీయుల దానికి నిరసన తెలపడం, అది ఆఖరుకు దిన్నకొట్లాటగావడం, స్పీకరు వఠను చాలించి నిష్క్రమించడం.... స్థూలంగా ఇదీ ఆవంఘటన

గుజరాత్ ప్రభుత్వం హరిజనులపట్ల అన్యాయంగా ప్రవర్తించిందనుకుంటే, ఆ పార్మర్ తన నిరసనను తెలియజేయడానికి మార్గం వుంది. సభలోనే తీర్మానాల గీర్మానాల ప్రతిపాదించి బిగ్గరగా కేకలువేసి మాట్లాడవచ్చు. కాని అతను ఆ మార్గాన్ని ఎన్నుకోలేదు. పొరపాటుగా వ్యవహరిస్తున్న తమ సభ్యుల్ని దానికి శేవకా నికిపార్లమెంటరీ వ్యవహారాలమంత్రి, తదితర అధికారసభ్యులు ప్రయత్నించారు. అదితప్పా? సరాసిరంధరలకు అని విరుద్ధమేననుకుందాం: వారిని మందలించవలసింది, పరిస్థితి సర్దుబాటు చేయవలసింది స్పీకరుకాని, ప్రతిపక్ష సభ్యులకేమిసంబంధం? వారు తొందరపడి దురుసుగా ఎందుకు జోక్యంచుకొని రావాలి? ఈ విధంగా ఈ విషయంలో అందరి పొరపాటూ వుంది, తొందరపాటూ వుంది.

రాజకీయ విభేదాలు, అధికార-ప్రతిపక్ష తత్వాల మధ్య సభాసాంప్రదాయాల, సభ్యతా సంస్కారాల మరుగున పడిపోతున్నాయి. ఒకరినొకరు అగుడు పట్టించాలనీ, చిన్నబుచ్చాలనే ధోరణితప్ప, పార్లమెంటరీ సాంప్రదాయాలను కాపాడాలనే కోరిక కన బడటం లేదు. ఆ మాయా ద్వేషాలు తప్ప పరస్పరానుకూల సహకారమవు తున్నది. సమస్యను దేశ దృష్టితో ప్రజల దృష్టితో కాకుండా పార్టీకోణం నుండి మాత్రమే చూడడం జరుగుతున్నది. అందువల్లనే ఇటువంటి కోప పీడనమైన సంఘటనలు సంభవిస్తున్నాయి. దీనివల్ల లోక్‌సభ స్థాయి, సభ్యుల గౌరవము దిగజారిపోతున్నాయి. ఈ మొగటుమనుషులేనా మన శాసనకర్తలు అని సామాన్యప్రజలు అనుకోవలసి వస్తున్నది. దేశప్రతిష్టనే మంటగలిపే ఇటువంటి సంఘటన మరలా జరగకూడదని, వారు అధికార పార్టీవారుకాని, ప్రతిపక్షీయులు కాని హుందాతనాన్ని వీడకూడదని ఆశిద్దాం.

ఈ సంఘటనకు మూలకారణమైన అహమ్మదాబాద్ అల్లర్లు మనకొక హెచ్చరికేమోననిపిస్తుంది. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఇటువంటి అల్లర్లు, అరాజకాలు జరగడం ఇది మొదటి పర్యాయంకాదు, గుజరాతే మొదటి రాష్ట్రంకాదు. రిజర్వేషన్లు విద్యార్థుల్లో నిరుద్యోగుల్లో ఆవేదనను,ఆగ్రహాన్ని, అసహనాన్ని కల్పిస్తుంటే; కొన్ని కులాలపట్ల ప్రత్యేకశ్రద్ధ కొన్ని దరిపట్ల నిరాదరణచూపే ప్రభుత్వవిధానం జన సామాన్యంలో తీవ్రమైన అసంతృప్తికి దారితీస్తున్నది నివురుగప్పిన నిప్పు

**జమీన్ రైతు**

వలెవున్న ఈ అసంతృప్తి ఎప్పుడు ఏరూపంలో ప్రజ్వరిల్లుతుందో అది ఎక్కడకు దారితీస్తుందో ననే భయ సందేహాలు కలగకపోవడంలేదు. ప్రభుత్వాలు ఈపరిస్థితిని, వాతావరణాన్ని గమనించడం అవసరం. ★

# రైతుసమస్యలనే ప్రస్తావించని ర్యాలీవల్ల ఎవరికిలాభం జరిగింది?

కోట్లాది రూపాయల ఖర్చుతో, పార్టీ యంత్రాంగాన్నంతటిని కదలించి, లక్షలాది జనంతో ఇం. కాం. ఢిల్లీలో జరిపిన కిసాన్ ర్యాలీవల్ల రైతులకు జరిగిన మేలేమిటి అని చూసుకుంటే, ఏమీకన్పించడంలేదు. చవకగా ఢిల్లీచూసే అవకాశం దొరికిందని జనం ర్యాలీకి వెళ్ళొచ్చారు. వీరంతా రైతులేనని ఇం. కాం. కు 'ఎదగా

**జనవాణి**

వున్నారని వారు ప్రదర్శించుకున్నారు. అంతకుమించి కిసాన్ర్యాలీవల్ల రైతులకు ఏమీ ఒరగలేదు

రైతులకు మేలు జరగకపోతే పోయింది. కనీసం రైతాంగ సమస్యలు కూడా అక్కడ ప్రస్తావనకు రాకపోవడం విచిత్రం. ప్రభుత్వం రైతులకు చేయ బోయే మేలు ఒక్కటికూడా ఈ ర్యాలీలో ప్రకటించలేదు. దీనిబట్టి, ఈ కిసాన్ ర్యాలీ అంతరార్థమేమిటో అర్థంచేసుకోవచ్చు.

మనరాష్ట్రం విషయమే తీసుకొంటే ప్రతిపక్షాల బెదిరింపులకులొంగి, అంజయ్య రైతులకు ఉదారంగా రాయితీలు ప్రకటించారు. శిస్తు మినహాయింపన్నారు. పంట బీమాపథకం వచ్చేస్తుందన్నారు. అప్పులు అడిగినన్ని అని నోరూరించారు. ఎరువులు, తెగుళ్ళమందులు సరఫరాచేస్తామన్నారు... ఇంకా ఏమేమోచెప్పారు. కానీ ఈనాటికి ఒక్కటికూడా ఆచరణలోకిరాలేదు. పైగా శిస్తులు నిలబెట్టి వసూలు చేస్తున్నారు. ఈ పరిస్థితిలో రైతులకు నిజమైన సాయంచేయడంమాని, రాష్ట్రం నుంచి 60 వేల మంది రైతులు ర్యాలీలో పాల్గొన్నారని ప్రకటిస్తుంటే, రైతులకు కడుపుమండక ఏమౌతుంది.

పడమటిపాలెం — డి. రమాధరరెడ్డి

## రైతుకు మిగిలేది శ్రమ మాత్రమేనా?

రానురాను వ్యవసాయం చేయడం దుర్లభంగా, దుర్భరంగా పరిణమిస్తున్నది. ఉద్యోగాలు చేసేవారు, వ్యాపారాలు నెరపేవారు, పరిశ్రమలు నడిపేవారితో పోలిస్తే నేడ్యం ఒక శ్రమగా మిగిలిపోతున్న దేతప్ప, రైతుకు మరేవిధంగా తోడ్పడడంలేదు.

ప్రభుత్వం నిర్ణయించిన, ధరకు ప్రభుత్వ సంస్థలే ధాన్యంకొనడానికి ముందుకు రావడంలేదు; వ్యాపారులు, దళారులమాత్రం రైతును దోపిడీచేస్తున్నారు. ధాన్యంధర అట్లానేవున్నా, ఇతర నిత్యావసర వస్తువుల ధరలన్నీ పెరిగిపోతున్నాయి. కూలీలరేటునుంచి, ట్రాక్టర్ బాడుగలు, తెగుళ్ళమందులు, ఎరువు....

—కొరత 7వ పేజీలో


ఆహ్వానము

హోటల్ సౌభాగ్య

( బోర్డింగ్ అండ్ లాడ్జింగ్ )

మెయిన్‌రోడ్డు — పొదలకూరు-524 345

తే 23-2-81 ది సోమవారం

మధ్యాహ్నం 2-30 గంటలకు

శ్రీ పెళ్లకూరు రామచంద్రారెడ్డిగారు

(కోస్తాజిల్లాల అభివృద్ధిమండలి - అధ్యక్షుడు)

ప్రారంభించెదరు.

శ్రీ నువ్వుల వెంకటరత్నంనాయుడుగారు

ఎం. ఎల్. ఏ

అధ్యక్షత వహించెదరు.

పై ప్రారంభోత్సవానికి స్నేహితులు, అభిమానులు అందరూ

ఇదే మా ఆహ్వానముగా భావించి విచ్చేయ ప్రార్థన.

ఇట్లు

మీ ఆగమనాభిలాషులు,

పూండ్ల చెంచురెడ్డి & పార్ట్‌నర్స్


● ఉత్తరక్రియలు ●



మద్రాసు, ప్రముఖ కళాదర్శకుడు, సినీ నిర్మాత

వి. వి. రాజేంద్రకుమార్ బి. ఎ.

13—2—81 తేది పరమపదించిరి.

— వారి కర్మక్రతువులు —

25—2—81 తేది బుధవారం మద్రాసు నెం. 1 టాంజూర్‌రోడ్డు టి. నగర్‌లో వారి గృహమున జరుగును.

వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ

భార్య వి. రోషిణి తమ్ముడు- వి. మహేష్.

కుమార్తెలు- వి. సుహాసిని, వి. సునందిని, వి. షాలిని.

కుమారుడు- వి. యజ్ఞేంద్రకృష్ణ.


అందమైన అచ్చు పనులకు

సారథి ప్రింటర్స్

నెల్లూరు

# జిల్లా వార్తలు

(1వ పేజీ తరువాయి)

జిల్లాలో చాకలిపోలు పెట్టి చాకగా పరుషులు అందజేయాలనే సంకల్పమైతే పర్యావరణ వారికందుబాటి పదరు పథకానికి పరిస్థితే సంధికొట్టినట్లుంది. ఊరూరా చాకలిపోలు మంజూరు చేస్తున్నారు. రిబ్బన్ లు కత్తిరిస్తున్నారు. [illegible] ఆ హంగామా చూస్తుంటే [illegible] చాకలింగక్షలో చాకము [illegible] అసలు [illegible] ఏమి [illegible] రేపనే జవాబు [illegible] తొరుకుతుంది.

○ ○ ○

[illegible] 19 వాక బంగళ్ళున్నాయి. వాటిలో ఎవ్వరైనా [illegible] వాక్యకు దొరికితే [illegible] ఉండేమోగనీ, [illegible] మూడునెలగా [illegible] ఇంక ఎందుకి [illegible] పాతకం. ఏ [illegible] కార్పొరేషనువారి [illegible] కూడా మూడె [illegible] ఎవ్వరైనావున్నా, దాంతో పాటు ఏ [illegible] [illegible] షరతట.

ఒక్క [illegible] వదిలేసేకాదు. జిల్లామొత్తం మీద చాకలిపోల పరిస్థితి, [illegible] వస్తువుల ధరలు యిట్లాచేస్తున్నాయి. పరి అధికారులు ఏమిచర్యలు తీసుకుంటారో, పంపిణీవిధానాన్ని [illegible] ప్రజాను కూలంగా రూపొందించకపోతే [illegible] ప్రాంతాల్లోనేకాదు. పల్లెల్లోకూడా బ్రతుకు దుర్భర మవుతుంది. అవాగక స్తనాంపలె వున్న [illegible] లను [illegible] హెచ్చు స్థితిలోవున్నట్లున్నారు అధికారులు.

### పొట్టపూడి పశువుల ఆస్పత్రి

[illegible] పశువుల ఆస్పత్రి వుంది ఈ పూర్లో. కాని దానికి భవనం లేదు. ఆ కొరతను తీర్చడానికి శ్రీమతి ఇందుపూరు బుజ్జమ్మ ముందుకు వచ్చింది. కుశన్మకేశ్రమం అంటారు కొబట్టి 16 తేది శంకుస్థాపన, వెంగులో [illegible] గ్రామ మహిళానే [illegible] ఎం.ఎల్.ఏ. శ్రీ ఎన్. శ్రీరామమూర్తిచేత చేయించారు. సభలు గీభలు ఏమీలేదు అతి నిరాడంబరంగా, మంత్రోక్తంగా ఆ కార్యక్రమం నిర్వర్తించారు.

బుజ్జమ్మగారు ఆ గ్రామ పాఠశాలకు, ఆయుర్వేద ఆస్పత్రికి భవనం కొని యిచ్చారు. చెన్నపల్లిపాళెం హైస్కూలుకు దాత అయ్యారు. అప్రకటితంగా ఇంకా అనేక దానధర్మాలు చేశారు. ఆమెలో ఔదార్యం, దాతృత్వం దాగి వున్నాయి. ప్రోత్సాహకులుంటే పెద్దపెద్ద సంస్థలకే ఆమె దాత కాగలదని మా విశ్వాసం. మిగిలివున్న ముందుకాలం దాల కొద్ది; దానధర్మాలలో [illegible] పడమని మా విజ్ఞప్తి.

పొట్టపూడిలో సేవాశక్తి గలిగిన యువకబృందం ఒకటి గ్రామాభివృద్ధికి నడుంకట్టివుంది. ఉత్సాహం పురికొల్పేసే ఆ యువబృందంలో ముందు నిలబడేవారు శ్రీ ఎ. సుధీర్ రెడ్డి. పొట్టపూడిని అభి వృద్ధిమార్గంలో, అత్యున్నత పథంలో నడి పించాలని వారికోర్కె. శ్రీ వంగల్లు రామి రెడ్డి, మారంరెడ్డి రమణారెడ్డివంటి పెద్దల సహకారం వారికుంది. ఇక వారు పూను కునే ఏ అభివృద్ధికార్యమైనా నెరవేరక ఏమౌతుంది!

### ఆత్మకూరులో పెళ్ళకూరు పర్యటన

కోస్తా ఆంధ్రా ప్రణాళికాభివృద్ధిసంస్థ అధ్యక్షులు శ్రీ పెళ్ళకూరు రామచంద్రా రెడ్డి 12 తేదీ ఆత్మకూరు తాలూకాలో పర్యటించారు. మొదటగా గుంపర్లపాడులో జి. ప. హైస్కూలు భవన ప్రారంభోత్స వం; ఈ భవనం శ్రీ బి. వి. రెడ్డి, తన తాత స్వర్గీయ బుర్రా వెంగళరెడ్డి స్మార కంగా కట్టించారట. ఎమ్మెల్యే డాక్టర్ బి. సుందరరామరెడ్డి అధ్యక్షించారు. అక్కడి నుంచి పాతనాపురం పాఠశాల ప్రారంభో త్సవం, చిరమన, హసనాపురంలలో అర్జీల స్వీకారం, ఎ. ఎస్. పేటలో హరి జన కాలనీకి రిబ్బను కత్తిరింపు: ఆత్మ కూరు ఆర్. టి. సి. డిపోకు శంకుస్థాపన నెల్లూరుపాళెం పాఠశాల భవనం ప్రారం భోత్సవం; దొంగలవడ్డ ఆర్మోల్లకన్నట్లు. ఏదాది క్రిందటే వాడకంలోకి వచ్చిన బట్టే పాడు. దొగ్గేరు కాక్ పేకి లాంఛన ప్రాయంగా రిబ్బను కత్తిరింపు.... ఇవన్నీ అయ్యాక ఆబర్న, ఆత్మకూరులో బహి రంగ సభ. దానికిముందు ఒక ఊరేగింపు కూడా జరిపారు. ఎవ్వరూ ఇటువంటిఉత్స వాలలో కనబడనిశ్రీ గంగవరపు తిరుపతి నాయుడు ఈ రతోత్సవానికి సారథ్యం వహించడం విశేషం.

సభలో నెల్లూరు ఎమ్మెల్యే శ్రీ కె. వి. సుబ్బారెడ్డి, శ్రీ పలమారెడ్డి, గంగ వరపు తిరుపతి నాయుడు మాట్లాడారు డాక్టర్ సుందరరామరెడ్డి అధ్యక్షించారు. ఉపన్యాసాలన్నీ షరామామూలే!

### ఉదయగిరి సబ్ స్టేషన్

ఉదయగిరిలో ఎలక్ట్రిక్ సబ్ స్టేషనుకు ఎలక్ట్రిసిటీబోర్డు చేర్మన్ డాక్టర్ నార్ల తాతారావు 17 తేది ప్రారంభోత్సవం జరి పారు. ఉదయగిరి క్లస్టర్ స్కీము క్రింద విద్యుదీకరింపబడే 79 గ్రామాలు, 88 మజిరా గ్రామాలకు సరైనవోల్టేజి సరఫరా చేస్తుంది ఈసబ్ కేంద్రం.

ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభకు ఉదయగిరిశాసనసభ్యులు శ్రీ ఎం. వెంకయ్యనాయుడుఅధ్యక్షిస్తూ, ఉదయగిరి తాలూకా దైన్యస్థితిని వివరించారు.

ఎలక్ట్రిసిటీ సూపరింటెండింగ్ ఇంజ నీరు శ్రీ వి.వి. రెడ్డి, నెల్లూరు ఆపరేషన్ సర్కిల్ లో జరుగుతున్న అభివృద్ధిని వివ రించారు. వి. వి. రెడ్డిగారు ఇక్కడికి ఎస్ ఇ. గా వచ్చి ఐదేళ్ళయింది. ఈ ఐదేళ్ళలో విద్యుత్ రంగంలో ఆయన సాధించిన ప్రగతి చూస్తుంటే, చాలా సం తృప్తికరంగా వుంది. ఐదేళ్ళ క్రింత జిల్లాలో 478 గ్రామాలకు కరెంటు వుండేది. ఇప్పుడు 863 గ్రామాలు వెలుగులో వున్నాయి. ఇంటింట దీపం పథకం క్రింద రాష్ట్రం మొత్తమ్మీద 10 వేల ఇళ్ళకు కరెంటుయిస్తే, ఒక్క నెల్లూరు సర్కిల్ లోనే 5,436 ఇళ్ళకు యిచ్చారు.

ఎలక్ట్రిసిటీబోర్డు సభ్యుడు శ్రీ బి. బసవరాజు ఉదయగిరి క్లస్టర్ పథకం క్రిం దికి రాకుండా మిగిలిపోయిన 13 గ్రామా లకుకూడా విద్యుచ్ఛక్తి ఇస్తామనిఅన్నారు. జనినేనిపల్లి సర్పంచ్ శ్రీ కె. పేరారెడ్డి స్వాగతించారు: కావలి డి.ఇ. శ్రీ ప్రేమ సాగర్ వందనాలు చెల్లించారు.

రాజారావుగారన్నట్లు, వెంకయ్య నాయుడు భగీరథప్రయత్నంచేసి సాధించిన క్లస్టర్ స్కీము ఇది ఈ పథకం పూర్తి అయితే ఉదయగిరిపేరు సార్థకమవుతుంది, వెంకయ్యనాయుడు శాసనసభ్యత్వమూ సార్థకమవుతుంది.

### పల్లెపాడు ఆశ్రమం

గాంధీజీ పాదధూళితో పునీతమైన పల్లె పాడు సత్యాగ్రహాశ్రమం భూమిని కొం దరు దురాక్రమించారట. శివాలయము, వేణుగోపాలస్వామి ఆలయ భూముల్లో కూడా ప్రవేశించారట. రిపోర్టుచేస్తే ఇదు కూరుపేట పోలీస్ పట్టించుకోలేదని ఆ గ్రామస్తులొకరువ్రాస్తున్నారు. వాళ్ళభయం ఈనాడు ఈ అక్రమణలను నిరోధించ కుంటే, రేపు రైతుల పొలాల్లోకూడా ప్రవే శిస్తారుగదా అని. పోలీస్ వెంటనే కదల గలరని ఆశిస్తాము. ★


సింహపురి సినిమా ప్రేక్షకులకు పసందైన కను విందు

రాఘవ సినీ కాంప్లెక్స్

(ఏర్ కండిషన్డ్ థియేటర్స్)

సమర్పించు

పంచవర్ణాల చిత్ర ధనస్సు

కృష్ణ
MAN WITH GOLDEN GUN
(మ్యాన్ విత్ గోల్డన్ గన్)
007 జేమ్సుబాండ్ చిత్రం
ఉ॥ 10-00. మ॥ 12-00. మ॥ 3-00
సా॥ 6-30. రాత్రి 9-45

కావేరి
గజదొంగ
ఎన్. టి. రామారావు. శ్రీదేవి. జయసుధ.
దర్శకత్వం : రాఘవేంద్రరావు.

లీలామహల్
(114 రోజులు దిగ్విజయ యాత్ర)
సర్దార్ పాపారాయుడు
ఎన్. టి. రామారావు, శ్రీదేవి, శారద.
దర్శకత్వం : దాసరి నారాయణరావు.
★
రోజూ మధ్యాహ్నం 12 గంటలకు
పండంటి జీవితం
శోభన్ బాబు, సుజాత, సత్యనారాయణ.

కిరణ్
ప్రేమాభిషేకం
అక్కినేని నాగేశ్వరరావు. శ్రీదేవి. జయసుధ.
దర్శకత్వం : దాసరి నారాయణరావు.
ఉ॥ 9-15. మ॥ 12-00. మ॥ 3-00.
సా॥ 6-30. రాత్రి 9-45.

కళ్యాణి
శ్రీవారి ముచ్చట్లు
(50 రోజుల ఎదురులేని ప్రదర్శన)
అక్కినేని నాగేశ్వరరావు, జయప్రద, జయసుధ.
దర్శకత్వం : దాసరి నారాయణరావు.


Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore-1 (A. P.)